
# మధుమేహం ఉందా..

## ఈ ఆహారాలను మర్చిపోవాల్సిందే..!



మధుమేహం ప్రపంచంలో అత్యధికంగా ఉన్న వ్యాధుల్లో ఇది కూడా ఒకటి. ఇందులో అత్యధిక మధుమేహ గ్రస్తులు ఉన్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. 2079 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారిలో ఈ మధుమేహ ప్రమాదం అధికంగా ఉంటున్నట్లు గుర్తించినట్లు వైద్యులు చెప్తున్నారు. అంతేకాకుండా చాలా మంది మధుమేహం బారిన పడిన తర్వాత ఎటువంటి ఆహారం తీసుకోవాలో తెలియక.. షుగర్ ఊబిలో కూరుకుపోతున్నారని చెప్తున్నారు వైద్యులు. అత్యధికంగా ఆహారం విషయంలో అప్రమత్తత లేకపోవడం వల్లే చాలా మందికి మధుమేహం అతిపెద్ద సమస్యగా మారుతోందని నిపుణులు తమ అధ్యయంలో కనుగొన్నట్లు వెల్లడిస్తున్నారు. ఒక్కసారి మధుమేహం వచ్చిందంటే అది తగ్గదు. నియంత్రించుకోవడం ఒక్కటే మార్గం. ఈ నియంత్రణలో మన ఆహారం ప్రధాని భూమిక పోషిస్తుందని నిపుణులు చెప్తున్న మాట. ప్రతి ఒక్క షుగర్ వ్యాధిగ్రస్తులు ఎటువంటి ఆహారం తీసుకోవాలి, ఏ ఆహారానికి దూరంగా ఉండాలో తప్పకుండా తెలుసుకోవాలని, కొన్ని ఆహారాలు ఎంత మేలు చేస్తాయో మరికొన్ని అంతే చేటు చేస్తాయని కూడా వివరిస్తున్నారు నిపుణులు. షుగర్ ఉన్న వారు రక్తంలో గ్రూకోజ్ స్థాయిలను, శరీరంలో ఇన్సులిన్‌ను పెంచే ఆహార పదార్థాలకు ఆమడ దూరం పాటించాలని, లేకపోతే ప్రమాదం, సమస్యలు తప్పవని వైద్యులు అంటున్నారు. కొన్ని ఆహారాలు, పానియాలు, మన రక్తంలోని గ్లూకోజ్, ఇన్సులిన్ స్థాయిలను సేవించడం మంచిదే అయినప్పటికీ అవి కూడా మధుమేహ వ్యాధిగ్రస్తులకు విషయంతో సమానంగా పనిచేస్తాయని అంటున్నారు వైద్యులు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం, అలసత్వం పాటించినా ప్రమాదం తప్పదని అంటున్నారు వైద్యులు. ఇంతకీ షుగర్ వ్యాధి ఉన్న వాళ్లు ఎటువంటి ఆహారాలకు దూరంగా ఉండాలో ఒకసారి చూసేద్దామా..

బేకరీ ఐటమ్స్: సాధారణంగానే కేకులు, కొన్ని రకాల బిస్కెట్లు వంటి వాటిని అధికంగా తింటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కానీ వీటిని షుగర్ ఉన్న వాళ్లు తింటే మాత్రం చిటికెడు కూడా తీవ్ర సమస్యలను తెచ్చిపెడతాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడం కోసం కేకులు, కుకీస్, వైట్ బ్రెడ్స్ వంటి బేకరీ పదార్థాలు పూర్తిగా మానుకోవాలి. ఇవి తింటే మన రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు ఒక్కసారిగా పెరుగుతాయి. ఇవి మన శరీరంలో చెడు కొవ్వును తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల వీటి స్థానంలో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం మంచిదని వైద్యులు వివరిస్తున్నారు. కూల్ డ్రింక్స్ కూడా మన ఆరోగ్యానికి మేలు చేయవని, మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇవి విష పానియాలుగా పనిచేస్తాయని అంటున్నారు నిపుణులు.

ఆల్కాహాల్: షుగర్ వ్యాధితో ఇబ్బంది పడే వారు ఆల్కాహాల్‌ను మానేయడమే శ్రేయస్కరం. మద్యం సేవించడం వల్ల మన లివర్ గ్లూకోజ్‌ను విడుదల చేసే సామర్థ్యం ప్రభావితమవుతోంది. అందువల్ల ఆల్కహాల్‌ను తీసుకోవడం మానేయడమే మంచిది. అంతేకాకుండా ఆల్కహాల్ వల్ల బరువు పెరిగే సమస్యలు కూడా పెరుగుతాయి. ఇతర ఆరోగ్య సమస్యలకు కూడా మద్యం తొలి మెట్టులా మారుతుందని వైద్యులు వివరిస్తున్నారు.

ప్రాసెస్డ్ ఫుడ్: వీటన్నింటితో పాటుగా షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రాసెస్డ్ ఫుడ్‌కు వీలైనంత దూరం పాటించాలి. వీటిలో అనారోగ్యకరమైన కొవ్వు, ఉప్పు స్థాయిలు అధికంగా ఉంటాయి. వీటి వల్ల టైప్ 2 డయాబెటీస్ పెరిగే ప్రమాదం ఉంది. అందువల్ల ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోకుండా ఉండటమే షుగర్ వ్యాధి ఉన్న వారికి మేలు చేకూరుస్తుంది. సమస్య ఉందని తెలిసిన వెంటనే వైద్యుల సలహా మేరకు ఆహార విషయంలో మార్పులు చేసుకోవాలి. అంతేకాకుండా మన లైఫ్‌స్టైల్‌ను కూడా హెల్తీగా మార్చుకోవాలి. వీటితో పాటుగా డ్రైడ్ ఫ్రూట్స్‌కు కూడా షుగర్ వ్యాధి ఉన్న వారు దూరం పాటించాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

అయితే షుగర్ వ్యాధి ఉన్నవాళ్లు షుగర్ తక్కువగా ఉండే కూరగాయలు, పండ్లు తినాలి. బ్రకోలి, క్యాబేజీ, యాపిల్స్, అవకాడోస్, బీట్‌రూట్స్, క్యారెట్స్ వంటి వాటిని తీసుకోవాలని వైద్యులు వివరిస్తున్నారు. షుగర్ వ్యాధి వచ్చిందని తెలిసిన వెంటనే జాగ్రత్తలు తీసుకోవడం ప్రారంభించాలని, లేనిపక్షంలో ఈ సమస్య పెరిగి పెద్ద ప్రమాదంలా అవతరిస్తుందని వివరిస్తున్నారు నిపుణులు.





# ఇంటర్వ్యూ కోసం ఇలా సిద్ధం కండి

ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురయ్యే తొలి అగ్నిపరీక్ష లాంటి సందర్భం ఏదైనా ఉంది అంటే అది ఇంటర్వ్యూ అనే చెప్పాలి. కొందరు రెండు మూడు ఇంటర్వ్యూల తర్వాత సెట్ అయిపోతారు. మరికొందరు మాత్రం ఎన్నిసార్లు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నా.. వాళ్లకి భయం పోదు. దాన్నే ఇంటర్వ్యూ ఫోబియా అని కూడా పిలుస్తారు. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే అసలు ఇంటర్వ్యూని ఎలా ఎదుర్కోవాలో మీకు తెలుసా? ఇంటర్వ్యూకు ఎలా ప్రిపేర్ అవ్వాలి? ఇంటర్వ్యూలో ఎలా సమాధానాలు చెప్పాలి? ఇలాంటి విషయాలు ఇక్కడ తెలుసుకుందాం..

**చేయాల్సినవి (Do's):**

- అదనపు రెజ్యూమేలు తీసుకెళ్లండి.
- కంపెనీ గురించి తెలుసుకోండి.
- ఒక రోజు ముందు డ్రెస్ ప్లాన్ చేయండి.
- బాగా నిద్రపోండి.
- సాధారణ ప్రశ్నలను ప్రాక్టీస్ చేయండి.
- మీరే కొన్ని ప్రశ్నలు సిద్ధం చేసుకోండి.
- ఇంటర్వ్యూకు ఎక్కడ జరుగుతుందో చెక్ చేయండి.

**చేయకూడనివి (Don'ts):**

- కంపెనీ గురించి తెలుసుకోకుండా వెళ్లకండి.
- ప్రశ్నలు లేకుండా వెళ్లకండి.
- టెక్నాలజీ చెక్ చేయడం మర్చిపోవద్దు.
- జాబ్ డెస్క్రిప్షన్‌ని పట్టించుకోకపోవద్దు.
- సిద్ధం కాకుండా వెళ్లకండి.
- ఆర్భాటం, హడావిడి చేసే దుస్తులు ధరించకండి.
- ఇంటర్వ్యూకు ముందు రాత్రి మేల్కొని ఉండకండి.

**ఇంటర్వ్యూలో:**

**చేయాల్సినవి:**

- ఉత్సాహంగా ఉండండి.
- STAR విధానం ఉపయోగించండి.
- గట్టి హ్యాండ్‌షేక్ ఇవ్వండి.
- ఆలోచించి ప్రశ్నలు అడగండి.
- జాగ్రత్తగా వింటూ ఉండండి.
- నవ్వుతూ సూటిగా మాట్లాడండి

**చేయకూడనివి:**

- ఆలస్యంగా రావద్దు.
- ఫోన్ చెక్ చేయకండి.
- మీ అనుభవం గురించి అబద్ధాలు చెప్పకండి.
- ఇంటర్వ్యూయర్‌ని అడ్డుకోకండి.
- స్లాంగ్ లేదా వదిలిపెట్టే పదాలు వాడకండి.
- జీతం గురించి వెంటనే అడగకండి.
- పూర్వ కంపెనీని దూషించకండి.

**బాడీ లాంగ్వేజ్:**

**చేయాల్సినవి:**

- నిటారుగా కూర్చోండి.
- సహజంగా నవ్వండి.
- చేతులు కనిపించేలా ఉంచండి.
- కొంచెం ముందుకు వాలి కూర్చోండి.
- ఇంటర్వ్యూయర్ ఎనర్జీని అనుకరించండి.
- మంచి ఐ కంటాక్ట్ ఉంచండి.
- మీరు వింటున్నారని చూపించడానికి తల ఊప

**చేయకూడనివి:**

- కాళ్ళు చేతులు టాప్ చేయకండి.
- టైమ్ చెక్ చేయకండి.
- చేతులు మడవకండి.
- దృష్టి తప్పించకండి.
- స్లోచ్‌గా కూర్చోకండి.
- జుట్టు లేదా ముఖంతో ఆడుకోవద్దు.
- ముడుచుకున్న బాడీ లాంగ్వేజ్ వాడకండి.

**ఇంటర్వ్యూకు తర్వాత:**

**చేయాల్సినవి:**

- 2 గంటల్లోపు ధన్యవాద మెయిల్ పంపండి.
- లింక్డ్ఇన్‌లో కనెక్ట్ అవ్వండి.
- ప్రత్యేకమైన విషయాలు చెప్పండి.
- ఆసక్తి కొనసాగిస్తున్నట్టు తెలియజేయండి.
- వారం తర్వాత ఫాలోఅప్ చేయండి.
- మీ ఇంటర్వ్యూ ప్రదర్శనపై ఆలోచించండి.

**చేయకూడనివి:**

- తరచుగా కాల్ చేయకండి.
- ఉద్యోగ శోధన ఆపేయకండి.
- ధన్యవాద నోటును మర్చిపోవద్దు.
- ఫీడ్‌బ్యాక్ అడగకపోవద్దు.
- నిరుత్సాహంగా ఫీల్ అవద్దు.
- ప్రతిరోజూ ఫాలోఅప్ చేయవద్దు.
- సోషల్ మీడియాలో పోస్ట్ చేయకండి.

**కఠినమైన ప్రశ్నలకు సమాధానాలు:**

**చేయాల్సినవి:**

- STAR విధానం వాడండి.
- అవసరమైతే విరామం తీసుకోండి.
- నెగెటివ్ విషయాలను పాజిటివ్‌గా మార్చండి.
- బలహీనతల గురించి నిజంగా చెప్పండి.
- ఎదుగుదల, నేర్చుకోవడంపై దృష్టి పెట్టండి.

**చేయకూడనివి:**

- అబద్ధాలు చెప్పకండి.
- బలహీనతలు చెప్పకండి.
- పాయింట్ లేకుండా మాట్లాడకండి.
- మేమొరైజ్ చేసిన సమాధానాలు ఇవ్వకండి.
- పూర్వ కంపెనీని విమర్శించకండి.

**వర్చువల్ ఇంటర్వ్యూలు:**

**చేయాల్సినవి:**

- ప్రశాంతమైన ప్రదేశాన్ని ఎంచుకోండి.
- సాధారణ నేపథ్యాన్ని వాడండి.
- టెక్నాలజీ ముందే టెస్ట్ చేయండి.
- ప్రొఫెషనల్ గా డ్రెస్ అవ్వండి.
- కెమెరా వైపు చూడండి,

**చేయకూడనివి:**

- డిమ్ లైటింగ్ వాడకండి.
- పెంపుడు జంతువులు లేదా కుటుంబ సభ్య అంతరాయం కలగనివ్వకండి.
- మ్యూట్ చేయడం మర్చిపోవద్దు.
- గందరగోళమైన బాక్గ్రౌండ్ వాడకండి.
- ప్రొఫెషనల్ కాని యూజర్‌నేమ్ వాడకండి.



## ఒకరు మన ప్రేమను రిజెక్ట్ చేస్తే

# ఎలా రియాక్ట్ అవ్వాలి..?

ప్రేమ.. ఏ భాషా వివరించలేని ఓ తియ్యని భావన. ప్రేమ అంటా ఏంటి అంటే ఒక్కొక్కరు ఒక్కో నిర్వచనం చెప్తారు. నిర్వచనం ఎంత మారిన భావన, అందులో ఉంటే మాధుర్యం ఒకటే. మనం ప్రేమించిన వ్యక్తి మనల్ని అంగీకరిస్తే తుదిశ్వాస వరకు జరిగే అద్భుత ప్రయాణంగా మారుతుంది. అదే వాళ్లు మన ప్రేమను తిరస్కరిస్తే.. అదే మధురమైన ప్రేమ మానని గాయంలో మారుతుంది. చాలా మంది అంగీకారమే తమకు సమాధానంగా వస్తుందని భావిస్తారు. అందుకే తిరస్కరణ వచ్చినప్పుడు దానిని స్వీకరించలేరు. ఇలాంటి సమయాల్లో కూడా ఒక్కొక్కరు ఒక్కోలా ప్రవర్తిస్తారు. అయితే అసలు మన ప్రేమను ఒకరు తిరస్కరిస్తే దానిని ఎలా చూడాలి? ఎలా స్వీకరించాలి? మనకు మనం ఎలా సర్దిచెప్పుకోవాలి? రండి తెలుసుకుందాం..

వారి నిర్ణయాన్ని గౌరవించండి. మిమ్మల్ని వారి స్థానంలో ఉంచండి: మీరు ఎవరినైనా తిరస్కరించి, వారు మిమ్మల్ని బయటకు అడగడానికి ప్రయత్నిస్తూ ఉంటే, వారికి మొదటిసారి సందేశం ఎందుకు అందలేదని మీరు ఆశ్చర్యపోతారు. వ్యక్తిగతంగా తీసుకోవద్దు. ప్రతి ఒక్కరికీ వేర్వేరు అభిరుచులు ఉంటాయి. కొంతమందికి పిజ్జా ఇష్టం ఉండదు. మరియు అందరూ పిజ్జాను ఇష్టపడతారు. మిమ్మల్ని ఇష్టపడే వారు బయట చాలా మంది ఉంటారు. ఒక్కసారి ఆలోచించండి. తిరస్కరణను ఎలా ఎదుర్కోవాలో మీకు ఇంకా ఇబ్బందిగా ఉంటే, ఒక్క క్షణం ఆలోచించండి. అది వారి మనసులో పని చేయదు కాబట్టి వారు 'కాదు' అని చెప్పేవారు. మరియు మీరు సూపర్ విలన్ అయి మైండ్ కంట్రోల్ మెషీన్‌ను కనిపెట్టగలిగినప్పటికీ, ముందుకు సాగడం ఉత్తమం.మీకు నచ్చే పని చేయండి. ఒక అమ్మాయి మిమ్మల్ని తిరస్కరించడం గురించి ఆలోచించకుండా, మరింత సరదాగా ఏదైనా చేయండి. మీ ప్రేమికుడి ద్వారా తిరస్కరించబడటం కంటే సరదాగా ఉండేదాన్ని కనుగొనడం కష్టం కాదు! మీ స్నేహితులతో మాట్లాడండి. మీరు ఎవరినైనా బయటకు ఆహ్వానించినప్పుడు తిరస్కరించబడిన ఏకైక వ్యక్తి మీరు కాకపోవచ్చు. తిరస్కరణను ఎదుర్కోవడంలో మీరు మరియు మీ స్నేహితులు ఒకరికొకరు సహాయం చేసుకోగలుగుతారు. మూవ్ ఆన్ అవ్వాలి. తిరస్కరణను ఎదుర్కోవడం కష్టం కానీ మీరు త్వరగా లేదా తరువాత ఎలా ముందుకు సాగాలో కనుగొంటారు. మరియు మీ తిరస్కరణ శక్తిని వేరొకరిని కనుగొనడానికి మళ్ళించకుండా ప్రయత్నించండి ఒంటరిగా ఉండటం ఆనందించండి మరియు చివరికి మీకు సరైన వ్యక్తిని మీరు కలుస్తారు. ఒక అమ్మాయి లేదా అబ్బాయి తిరస్కరించిన తర్వాత ఏమి చేయాలో తెలుసుకోవడం మీ వ్యక్తిగత జీవితానికి కూడా మంచిది. మీరు ఎంత త్వరగా నేర్చుకుంటే, మీరు జీవితంలో అంత సంతోషంగా ఉంటారు. మీకు 45 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు మీరు తిరస్కరించబడరని ఊహించుకోండి. గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఒక వ్యక్తి మనల్ని తిరస్కరించబడటంతో ప్రపంచం అంతం కాదు.

